ప్రజా దివస్‌లో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్‌ఖరే

పోలీస్ వ్యవస్థను గౌరవించేలా పని చేయండి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే

భూపాలపల్లి రూరల్, మార్చి 10 : పోలీస్ వ్యవస్థను ప్రజలు గౌరవించేలా సేవ లందించాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 22 మంది ఫిర్యాదు దారులు అందజేసిన పిటిషన్లను ఎస్పీ స్వీకరిం చారు. ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. సామాన్య ప్రజలకు పోలీసులు అండగా ఉండాలని, వారితో స్నేహ భావంతో మెలుగుతూ వారి ఫిర్యాదులను స్వీకరించి సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు కనబడినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు, సంఘ వ్యతిరేక శక్తులతో అప్రమత్తంగా ఉంటూ, పోలీసులకు తెలుపాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మల్లేశం

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ములుగురూరల్, మార్చి 10 : ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యా ర్థులు పాలెం సునీత, పల్లెపు శృతి, బైరి శ్రావ్య, సయ్యద్ బీబీ, సయేదా రబియా బష్తి రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపిక కాగా, సోమవారం ప్రిన్సిపాల్ మల్లేశం వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఇంపాక్ట్ ఆఫ్ సాయి సాయిల్ అర్థోపార్ట్స్ ఇన్ చిల్లి క్రాస్ ఇన్ జాకారం విలేజ్ ఆఫ్ ములుగు డిస్ట్రిక్ట్' అనే అంశంపై జాకారం గ్రామంలో మిరప పంటపై పరిశోధన చేశారని అన్నారు. ఈ పరిశోధన పోటీలు రాష్ట్రంలో అన్ని డిగ్రీ కళాశాలల నిర్వహించగా ములుగు కళా శాల విద్యార్థులు సైతం ఎంపికయ్యారని వివరించారు. జిజ్ఞాస కన్వీనర్ డాక్టర్ కే సరిత, వైస్ ప్రిన్సిపాల్ బాలయ్య, అధ్యాపకులు భాస్కర్, కవిత, నామణి, శిరీష, రాధిక, అనిల్‌కుమార్, ఉదయశ్రీ, విజిత, జగధీశ్, శ్రీను, మౌలానా, అనిత, రమేశ్, లక్ష్మి, షరీఫా, ఐలయ్య, రమేశ్, రాంచందర్ పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణానికి హాజరైన ఎమ్మెల్సీ సిరికొండ

వైభవంగా నరసింహుడి కల్యాణం

రేగొండ, మార్చి 10 : కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి కల్యాణవేడుకలు సోమ వారం రాత్రి వైభవంగా జరిగాయి. ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందజేశారు. అలాగే శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి కల్యాణ వేడుకలకు హాజర య్యారు. అంతకు ముందు నరసింహస్వామి, లక్ష్మీదేవిని వేర్వేరుగా పల్లకీ సేవపై అలయం నుంచి తీసుకవచ్చి వేద పండుతులు ఎదుర్కోళ్ల తంతు నిర్వహించారు. అనంతరం కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లకు కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, కార్యనిర్వహణ అధికారి ఎస్ మహేశ్‌కుమార్, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది రవీందర్, శ్రావణ్‌కుమార్ పాల్గొ న్నారు. రేగొండ ఎస్సై సందీప్‌కుమార్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

జాదరావుపేటలో విద్యుత్ తీగలతో ఉచ్చు

- తప్పిన పెనుప్రమాదం..
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు

గ్రామంలో విచారణ చేస్తున్న పోలీసులు

కాటారం, మార్చి 10 : మండలంలోని జాదరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో సదయ్య అనే వ్యక్తి ఇంటి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు 11కేవీ విద్యుత్ లైన్‌తో ఉచ్చు ఏర్పాటు చేయడం కలకలం సృష్టించింది. గ్రామస్తుల వివ రాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామ శివారు లోని చర్చి సమీపంలోని 11కేవీ విద్యుత్ తీగలకు ఇనుప తీగను తగిలించి సుమారు 200 మీటర్ల దూరం వరకు తీగను చాపి సదయ్య ఇంటి దర్వాజాల చుట్టూ నడుముకు తగిలే స్థాయిలో వన్య ప్రాణులకు ఉచ్చు పెట్టినట్లు కట్టారు. సోమవారం తెల్లవారు జామున సదయ్య ఇంటి సమీపం లోని ఓ మహిళ కాలకృత్యాల కోసం దారి వెంట వెళ్తుండగా తీగ కనిపించడంతో కేకలు వేసింది. దీంతో పలువురు వచ్చి దానిని పరిశీలించి ఎక్కడ వరకు ఉందో గమనించగా సదయ్య ఇంటి వద్దకు ఉన్నట్లు గుర్తించారు. తీగను గొడ్డ లితో నరికివేసిన అనంతరం సదయ్యను పిలవడంతో బయ టకు వచ్చి భయాందోళనకు గురయ్యాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై-2 శ్రీనివాస్ సిబ్బందితో కలిసి జాదరావుపేటకు వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీ లించి వివరాలు తెలుసుకు న్నారు. కాగా, దామెరకుంట సబ్‌స్టేషన్ నుంచి వేసిన 11కేవీ విద్యుత్ లైన్‌కు విద్యుత్ సరఫరాను గతం లోనే గ్రామ సమీపంలోని స్తంభం వద్ద జంపర్ ఓపెన్ చేసి నిలిపేశారు. దీంతో దుండగులు వేసిన విద్యుత్ తీగతో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరిపీల్చుకుంటున్నారు. కాగా, బాధితులు పోలీస్టేష న్‌లో ఫిర్యాదు చేయలేదని తెలుస్తోంది.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

భూపాలపల్లి అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

భూపాలపల్లి రూరల్, మా ర్చి 10 : ప్రజావాణి కార్యక్ర మానికి ప్రాధాన్యతని స్తూ ఫిర్యాదులను సత్వరమే పరి ష్కరించాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అందజేసిన 45 ఫిర్యాదు లను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యా దులను ఎండార్స్‌మెంట్ చేసినట్లు తెలిపారు. దర ఖాస్తులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ పరిష్కరించాలని అధికారులకు సూచిం చారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలె క్టర్ విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

రామప్ప సరస్సు ఒగరు కాలువకు బుంగ

ఒగరు కాలువకు పడిన బుంగ

వెంకటాపూర్, మార్చి 10 : రామప్ప సరస్సు ప్రధాన కాలువైన ఒగరు కాలువకు బుంగ పడి నీరు వృథాగా పోతున్నది. ఆదివారం రాత్రి తూముకు సమీపంలో బుంగ పడి నీరు వృథాగా పోవడంతో సమీపంలోని పంట పొలాలు నీట మునిగాయి. విషయం తెలుసుకున్న నీటి పారుదల శాఖ అధికా రులు సోమవారం డీఈ రవిందర్, ఈఈ నార యణ, ఏఈ జయంతి పరిశీలించి తూముల నీటి సరఫరా నిలిపివేశారు. త్వరలో మరమ్మతు చేసి పంటలకు నీరందిస్తామని తెలిపారు.

పంట కాల్వలను పరిశీలించిన బీఆర్ఎస్ నేత

ఎస్సారెస్పీ కెనాల్‌ను పరిశీలిస్తున్న గోవిందర్‌నాయక్, రైతులు

ములుగురూరల్, మార్చి 10 : మండలంలోని సర్వాపురం, రాయినిగూడెం, కొత్తూరు, పం చోత్కులపల్లి గ్రామాల్లోని పంట కాల్వలను బీఆర్ఎస్ నాయ కుడు పోరిక గోవిందర్‌నాయక్ సోమవారం రైతులతో కలిసి పరిశీలించారు. పంటలకు ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా సాగు నీటిని అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ రవీందర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, రైతులు ఐలయ్య, భిక్ష పతి, సాగర్, గణేశ్, శ్రీనివాస్, నారాయణ, మధూ కర్, నవీన్, సంతోశ్, సాయి ఉన్నారు.

డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయండి : డీఈవో

భూపాలపల్లి రూరల్, మార్చి 10 : జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనుల కోసం డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని డీఈవో రాజేందర్ అన్నారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. కార్యాలయానికి పనులు, బిల్లుల కోసం వచ్చే వారి వద్ద డబ్బులు వసూలు చేస్తే కార్యాలయ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

పెసా గ్రామ సభల ద్వారానే వీడీసీలు ఇవ్వాలి

మంగపేట, మార్చి 10 : మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో వివిధ అభివృద్ధి పనులు చేసేందుకు పెసా గ్రామ సభ ద్వారానే స్థానిక ఆదివాసులకు వీడీసీలు ఇవ్వాలని ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ పోలెబోయిన ఆదినారాయణ కోరారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో బద్రుకు వినతిపత్రం ఇచ్చారు. 1996 జీవో ఎంఎస్ నంబర్ 66, జీవో ఎంఎస్ నంబర్ 109 ప్రకారం ఆదివాసీలకే వీడీసీలు ఇవ్వా లని, గిరిజనేతరులకు ఎలాంటి వీడీసీలు ఇవ్వొద్దన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, తోలేం నర్సింహా రావు, అన్నెబోయిన సమ్మయ్య, అలెం నర్సింహారావు, కొమరం రవి, తోలెం సుధాకర్, జబ్బ నరేశ్, పునెం ప్రశాంత్ ఉన్నారు.

సురేఖ కుటుంబానికి డీఎంహెచ్‌వో పరామర్శ

గోవిందరావుపేట, మార్చి10 : పస్రా పీహెచ్‌సీ పరిధి ప్రాజెక్టు నగర్ ఉప కేంద్రంలో ఏఎన్ఎంగా పనిచేస్తూ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సురేఖ కుటుంబాన్ని డీఎంహెచ్‌వో గోపాల్‌రావు సోమవారం పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలలు వేసి నివాళుర్పించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఐకమత్యాన్ని చాటి సురేఖ కుటుంబానికి రూ.71 వేలు ఆర్థిక సాయంగా అందించడాన్ని ఆయన అభినందిం చారు. ప్రత్యేక చొరవ చాటిన వైద్య ఉద్యోగుల సంఘం ఐఎన్టీసీ 3194 జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కోశాధికారి వినోద్‌ను ప్రశంసించారు. కొవిడ్ సమయంలో సురేఖ ప్రజలకు విశేష సేవలు అందించిందని, ఆమె విధులు మరువలేనివన్నారు. ఆయన వెంట వైద్యులు చంద్ర కాంత్, శ్రీకాంత్, మధు, డెమో సంపత్, కార్యాలయ సూపరింటెం డెంట్ విజయ్‌భాస్కర్, డీపీహెచ్ఎం శకుంతల, సీనియర్ అసిస్టెంట్ గణేశ్, పీహెచ్‌సీ సిబ్బంది, ఆశావర్కర్లు ఉన్నారు.

జీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా ప్రతాప్

వెంకటాపురం(నూగూరు), మార్చి 10 : మండలంలోని గొండ్వానా సంక్షేమ పరిషత్ సంఘ (జీఎస్పీ) ములుగు జిల్లా అధ్యక్షు డిగా పూనెం ప్రతాప్ సోమవారం ఎన్నికయ్యారు. మండలకేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ప్రతాప్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆదివాసీ చట్టాలు పూర్తి స్థాయిలో అమలు జరిగేంత వరకు, న్యాయ కళాశాల భద్రాచ లంలో ఏర్పాటు చేసే వరకు ప్రభుత్వంపై దండయాత్ర కొనసాగుతుం దని తెలిపారు. అనివార్య కారణాల వల్ల జిల్లా కమిటీలో మార్పులు, చేర్పులు, చేశామని వివరించారు.

రాష్ట్ర స్థాయిలో సైక్లింగ్ క్రీడాకారుల ప్రతిభ

ములుగురూరల్, మార్చి 10 : ఖేల్‌లో ఇండియా క్రీడల్లో భాగంగా రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను సోమవారం జిల్లా కేంద్రంలో డీఎస్‌వో రవి, సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ 24 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొని కొంత మంది క్రీడాకారులు ప్రతిభ కనబర్చి బంగారు, రజత పతకాలు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ చాటిన వారికి స్పోర్ట్స్ సైకిళ్లను అందిం చనున్నట్లు ప్రవీణ్ పేర్కొన్నారు.

కరాటేలో పతకాలు

ఏటూరునాగారం, మార్చి 10 : కరాటేలో మండలకేంద్రానికి చెందిన పలువురు బంగారు పతకాలు సాధించినట్లు జిల్లా కరాటే అసో సియేషన్ ప్రధాన కార్యదర్శి అబ్బు తెలిపారు. గచ్చిబౌళిలో నిర్వహిం చిన రాష్ట్ర స్థాయి కరాటే సెలక్షన్స్‌లో ఏటూరునాగారం కరాటే అకాడ మీకి చెందిన వారు పాల్గొన్నట్లు చెప్పారు. సబ్ జూనియర్ స్థాయిలో నిర్వహించిన పోటీలో వసంత విశాల్ సాయి బంగారు పతకం, ఊరు గొండ అభిలేష్ సిల్వర్ పతకం, భూక్యా అభిరాం కాంస్య పతకం, బాలి కల విభాగంలో అలువాల విఘనా కాంస్య పతకం సాధించినట్లు తెలి పారు. బంగారు పతకం సాధించిన విశాల్ సాయి జూన్ 14 ఉత్తరాఖం డ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీకి ఎంపికైనట్లు తెలిపారు.

చెట్టును ఢీకొన్న 102 వాహనం

తాడ్వాయి, మార్చి10 : 102 వాహనం చెట్టుకు ఢీకొట్టిన ఘటనలో డైవర్ ప్రశాంత్‌కు గాయాలయ్యాయి. సోమవారం ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రి నుంచి గర్భిణులను ప్రసవం కోసం ములుగు తీసు కువెళ్లి వారిని ఆస్పత్రిలో చేర్పించి తిరిగి ఏటూర్‌నాగారం వస్తున్నాడు. మండలకేంద్రం దాటిన తర్వాత ఇసుక లారీలు ఒకదానికి ఒకటి ఓవ ర్‌టేక్ చేసుకుంటూ 102 వాహనం పైకి దూసుకురావడంతో డ్రైవర్ భయంతో వాహనాన్ని రోడ్డు దించిన క్రమంలో పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొట్టింది. ఈప్రమాదంలో వాహనంలో ఉన్న ఓ వృద్ధురాలు కాలు విరగగా మరో వ్యక్తికి, డ్రైవర్‌కు గాయాలయ్యాయి.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి

తాడ్వాయి, మార్చి10 : మహిళా సంఘాల సభ్యులు వేసవికాలంలో వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు చేపట్టాలని డీఎంహెచ్‌వో గోపా ల్‌రావు సూచించారు. గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తిలో సోమ వారం మహిళా సంఘాల మహిళలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు. వడదెబ్బకు గురికాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే పీహెచ్‌సీకి రావాలని సూచించారు. ఆయనవెంట వైద్యాధికారి చిరంజీవి ఉన్నారు.

ఆంగ్లంలో మెళకువలు నేర్చుకోవాలి

వెంకటాపూర్, మార్చి 10 : ఉపాధ్యాయులు ఆంగ్లంలో మెళకువలు నేర్చుకోవాలని సమగ్ర శిక్షా సెక్టోరియల్ అధికారి అర్జు రాజు అన్నారు. మండలంలోని జవహర్‌నగర్ ఆదర్శ పాఠశాలలో మండలానికి ఆరు గురి చొప్పున 54 మంది ఆంగ్ల ఉపాధ్యాయులకు దిశ ఫౌండేషన్ సహ కారంతో డీఈవో పాణిని ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించగా రాజు హాజరై మాట్లాడారు. దిశ ఫౌండేషన్ వారు అందజేసే మెటీరీ యల్ సహకారంతో వీడియో లెస్సన్స్ ద్వారా బోధన చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలకు వీడియో పాఠాల మొమరీ కార్డ్స్, వర్క్ బుక్‌లు, ప్లాష్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా 80 రోజు ల్లోనే విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నారని, కలె క్టర్ ఆదేశాల మేరకు మొదటి 54 పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయు లకు శిక్షణ ఏర్పాటు చేశామన్నారు. దిశ ఫౌండేషన్ ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, ముబిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుండెపోటుతో జర్నలిస్టు మృతి

ములుగురూరల్, మార్చి 10 : ములుగు జిల్లాలో జర్నలిస్టుగా పని చేస్తున్న తొగరి శంకర్(45) గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుద్దారం గ్రామా నికి చెందిన శంకర్ కొంత కాలంగా ములుగు జిల్లా కేంద్రంలో జర్నలి స్టుగా పనిచేస్తున్నాడు. ఆయన ఆకస్మాత్తుగా మృతి చెందడంతో ములు గులో విషాదచ్ఛాయలు అలుముకున్నాయి. శంకర్ మృతి పట్ల తోటి జర్నలిస్టులు, రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

పోషణ ఖర్చులు చెల్లించాలని తీర్పు

ములుగురూరల్, మార్చి10 : ఆస్తి పంచుకొని తల్లి ఆలన, పాలన చూడకపోవడంతో పోషణ ఖర్చుల కింద నెలకు రూ.10వేలు చెల్లిం చాలని ఆర్డీవో వెంకటేశ్ తీర్పు వెలువరించారు. వెంకటాపూర్ మం డలం జవహర్‌నగర్ గ్రామానికి చెందిన అజ్మీరా ధమయంతి ఇద్దరు కుమారులైన గోపాల్‌సింగ్, జయపాల్‌సింగ్ తన భర్త పేరుపై ఉన్న 10ఎకరాల వ్యవసాయ భూమితో పాటు ఇంటిని వారి పేర్లపై మార్చు కొని పోషణ ఖర్చులు, ఆరోగ్య ఖర్చులు ఇవ్వడం లేదంటూ ఇటీవల ఆర్డీవో కోర్టులో ఫిర్యాదు చేసింది. ఈ నెల 1న దర్యాప్తు చేసి విచా రణ అనంతరం ధమయంతి కుమారులు ఆమెకు నెలకు రూ.10వేల చొప్పున డబ్బులను చెల్లించాలని ఆర్డీవో ఉత్తర్వులు జారీ చేశారు.

ఆశ్రమ పాఠశాల సిబ్బందికి వైద్య పరీక్షలు

వాజేడు,మార్చి,10 : మండలంలోని పేరూరు బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో పనిచేస్తున్న సిబ్బందికి డిప్యూటీ డీఎంహె చ్‌వో కోరం క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు సోమవారం పేరూరు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది రక్త నమూనాలు సేకరించి వైద్య పరీక్షలు చేశారు. హెచ్ఈవో పాయం వేణుగోపాలకృష్ణ, ఏంఎల్‌హెచ్‌పీ నవీన్, హెల్త్ అసిస్టెంట్లు తిరుపతి, శ్రీనివాస్, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి వైద్యసి బ్బంది పాల్గొన్నారు.

సావిత్రీ బాయి పూలే వర్ధంతి

వెంకటాపురం (నూగూరు), మార్చి10 : మండలకేంద్రంలో సావిత్రీ బాయి పూలే వర్ధంతి వేడుకలను దళిత ఉద్యమ కారుల ఆధ్వ ర్యంలో సోమవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యాసం రమేశ్, కోగిల ఆనంద్, వాసంపెల్లి సత్యం, మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గణపురం, మార్చి 10 : చెల్పూర్ కేటీపీపీ సమీపంలో కారు, ద్విచ క్ర వాహనం ఢీకొన్న ఘటనలో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. స్థాని కుల కథనం ప్రకారం.. రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన నరేశ్ భూపాలపల్లి నుంచి బైక్‌పై గ్రామానికి వస్తున్నాడు. ఈ క్రమంలో కేటీపీపీ సమీపంలోని డివైడర్ వద్ద యూటర్న్ తీసుకుం టున్న కారును ఢీకొట్టడంతో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు.

17న భవన నిర్మాణ కార్మికుల మహా సభ

మహదేవపూర్,మార్చి 10 : జిల్లా కేంద్రంలో ఈ నెల 17న భవన నిర్మాణ కార్మికుల మూడో మహా సభను నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కుడుదుల వెంకటేష్ తెలిపారు. సోమ వారం మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యా లయంలో కార్మికులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించి మాట్లా డారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండారి లావణ్య, లక్ష్మీరాజ్యం, కామెడి మల్లన్న, సదానందం, గోనె రవి, కార్మి కులు అయిలీ సాంబమూర్తి, సమ్మయ్య, కాగిత పద్మ, బల్ల శ్రావణ్, జోడు శేఖర్, అనిల్ ,రాజు, ఊదరి గట్టయ్య పాల్గొన్నారు.

పాఠశాలలో గ్యాస్ లీకేజీ ఎగిసి పడిన మంటలు

భూపాలపల్లి రూరల్, మార్చి 10 : పాఠశాలలో గ్యాస్ లీకేజీ కావ డంతో ఒకే సారి ఎగిసి పడిన మంటలకు విద్యార్థులు, ఉపాధ్యా యులు పరుగులు తీశారు. ఈ ఘటన భూపాలపల్లి పట్టణంలోని కాసింపల్లి ప్రభుత్వ పాఠశాలలో జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కథనం ప్రకారం.. సోమవారం ఉదయం మధ్యాహ్న భోజన కార్మికురాలు నరిగేటి మల్లమ్మ మధ్యాహ్న భోజనం వండడా నికి గ్యాస్‌ను అంటించడంతో ఒకే సారి గ్యాస్ స్టవ్ నుంచి మంటలు వచ్చాయి. పైపు ద్వారా మంటలు గ్యాస్ బండకు అంటుకొని మంట లు ఎగిసి పడడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న స్థానికులు మంటలను ఆర్పి వేశారు.

ప్రజల కోసం పనిచేస్తాం..

టేకుమట్ల, మార్చి 10 : తాము వ్యక్తిగత స్వార్థం కోసం కాకుండా ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తామని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పొన్నం భిక్షపతి, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేశ్ అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ మండలం, జిల్లా లో అక్రమ దందాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని అనేక పోరా టాలు చేస్తున్నామని, ఆ పోరాటాల ద్వారా ఎమ్మెల్యే, అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటున్నారన్నారు. అందులో భాగంగానే కలికోటపల్లి- ఓడేడు మానేరుపై వంతెన నిర్మాణం చేయాలని, అక్ర మ టోల్ టాక్స్ రద్దు చేయాలని సంబంధిత అధికారులకు వినతిప త్రం అందజేశామని, కొన్ని పత్రికలు కూడా దందాను గుర్తించి వార్త లు రాశారని తెలిపారు. ఒకటి రెండు పత్రికలు అక్రమ వసూళ్లకు పా ల్పడుతున్న వ్యక్తులకు వత్తాసు పలికేలా కథనాలు రాయడం బాధాక రమన్నారు. జిల్లా కమిటీ సభ్యుడు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ కార్మిక విభాగం మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణగౌడ్ పాల్గొన్నారు.

డీఎల్ఎస్సీ నిర్వహించాలి

ములుగురూరల్, మార్చి 10 : జిల్లాలోని వెంకటాపురం, మంగ పేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వాజేడు మండలంలోని గిరిజన ఇసుక సొసైటీలకు ప్రభుత్వం జాయింట్ సర్వే చేసి నేటికి సంవత్సరం అయినా డీఎల్ఎస్సీ నిర్వహించలేదని, వెంటనే నిర్వహిం చాలని ఇసుక సొసైటీ జిల్లా అధికార ప్రతినిధి దబ్బకట్ల సుమన్ అన్నారు. ఈ విషయమై ములుగులో కలెక్టర్‌ను కలిసి వినతపత్రం అందజేశారు. అనంతరం సుమన్ మాట్లాడుతూ డీఎల్ఎస్సీ నిర్వహిం చకపోవడంలో కలెక్టర్ అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మంత్రి సీతక్క వెంటనే స్పందించి ఇసుక డీఎల్ఎస్సీ నిర్వహనకు కలెక్టర్‌ను ఆదేశించాలని కోరారు. గిరిజన ప్రజల సంక్షేమానికి పాటు పడని అధి కారులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పర్షిక సతీశ్, నర్సయ్య, సురేశ్, నారాయణ ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గోవిందరావుపేట, మార్చి10 : గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని పస్రా దయ్యాల వాగు సమీపంలో సోమ వారం జరిగింది. ఎస్సై కమలాకర్ కథనం ప్రకారం.. వాగు సమీ పంలో గుర్తు తెలియని వ్యక్తి స్పృహ తప్పి పడిపోయాడని డయల్ 100 ద్వారా సమాచారం అందిందన్నారు. సంఘటనా స్థలానికి చేరు కున్న పోలీసులు సదరు వ్యక్తిని ములుగు ప్రభుత్వ దవఖానకు తర లించగా చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడని తెలిపారు. సదరు వ్యక్తి వివరాలు తెలిసిన వారు 8712670085 , 8712670086 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఉపకరణాల అందజేత

ములుగురూరల్, మార్చి10 : జిల్లా కేంద్రంలోని ఎంఈవో కార్యా లయంలో సోమవారం ములుగు మండలానికి చెందిన దివ్యాంగ విద్యార్థులకు అలింకో సంస్థ సమకూర్చిన ఉపకరణాలను ఎంఈవో శ్రీనివాసులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, సంస్థ ప్రతినిధులు ప్రీతి, రతన్‌సింగ్, విద్యా ర్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి రూరల్, మార్చి 10 : ప్రభుత్వం కల్పిస్తున్న రాయి తీని ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని సబ్ రిజిస్టర్ రాము అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా పరిధిలోని సబ్ రిజి స్టర్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్-2020 అప్లికేషన్లపై స్థానిక రియ ల్టర్లు, ఏజెంట్లు, దస్తావేజుల లేఖరులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 సంవత్సరంలో ఎల్ఆర్ ఎస్ అప్లికేషన్లు పెట్టుకున్న వారందరూ మార్చి 31 వరకు డబ్బులు చెల్లిస్తే 25 శాతం రాయితీని ప్రభుత్వం కల్పిస్తున్నదన్నారు. అప్లయ్ చేయనివారు సేల్ డీడీ సమయంలో ఎల్ఆర్ఎస్, రిజిస్ట్రేషన్ ఫీజు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. టీపీవో సునీల్‌కుమార్, రియల్టర్లు అలుగం సుధాకర్, సరిగంటి రమేశ్, డాక్యుమెంట్ రైటర్లు ప్రకాశ్‌రావు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయా